పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత



బొమ్మనహాళ్: శ్రీధరఘట్టలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



వజ్రకరూరు: గంజికుంటలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి,ఎమ్మెల్సీ పోతుల సునీత

బొమ్మనహాళ్: పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి విప్ గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెక్ట్ అందజేశారు. ముందుగా విప్ రూ.90 లక్షలతో వ్యయంతో వెయ్యి మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణానికి భూమి పూజ చేశారు. విప్ మాట్లాడుతూ శ్రీధరఘట్ట గ్రామంలో రూ. 90 లక్షల వ్యయంతో గోదాం నిర్మిస్తున్నామన్నారు. అలాగే రూ.22 లక్షలతో డ్రైనేజీలు నిర్మిస్తామని, రూ. 5 లక్షలతో పశువైద్యశాలకు మరమ్మతు చేయిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అర్హత ఉన్నా కేవలం ధ్రువీకరణ పత్రాలు లేవన్న కారణంతో లబ్ధి పొందలేని ప్రజలకు అవసరయ్యే కీలక పత్రాలు అందజేస్తామన్నారు. గత టీడీపీ పాలనలో ప్రభుత్వానికి సంబంధించిన ఏ పని కావాలన్నా కార్యాలయాల చుట్టూ తిరగడంతో పాటు లంచాలు ఇచ్చుకునే పరిస్థితి ఉండేదని విమర్శించారు. నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పరిస్థితిని పూర్తిగా మార్చివేశారన్నారు. పెన్షన్ కావాలన్నా, రేషన్ కావాలన్నా నేరుగా ఇంటికే తీసుకువచ్చే వలంటీర్ వ్యవస్థను తెచ్చి గ్రామ సుపరిపాలన సాగిస్తున్నారన్నారు. ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. శ్రీధరఘట్ట గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు రూపంలో రూ.3.10 లక్షలు లబ్ధి పొంది పొందారని వివరిస్తుంటే... వారి కుటుంబ సభ్యులు దురుసుగా ప్రవర్తించడం టీడీపీకి సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సర్పంచ్ యోగేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి, రామకృష్ణ, రామాంజినేయరెడ్డి, ఆనంద్, తిప్పేస్వామి, వీరన్నగౌడ్, కృష్ణ, దేవన్న, ఆంజినేయులు, వెంకట్‌రెడ్డి, గాదిలింగ, నాగరాజు, బుజ్జి, నబిసాబ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షమ పథకాలు

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరె డ్డి, వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. సోమవారం మండలంలోని గంజికుంటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. అనంతరం సమస్యలను అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించా రు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కులమతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారన్నారు.గత ప్రభుత్వ హయాంలో కేవలం పచ్చచొక్కాలు వేసుకున్న వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందాయని గుర్తుచేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలు మరోమారు ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, విశ్రాంత వీఆర్‌ఓ మల్లికార్జునరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, బీసీ సెల్ కార్యదర్శి వశికెర రమేష్, గ్రామ సచివాలయ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ సర్పంచులు ఆవుల వెంకట్రాముడు, కురుబ లింగన్న, నాయకులు బి.క్రిష్టప్ప, నాగిరె డ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మల్లిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బోయ వెంకటేష్, సూర్యనారాయణ, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి,యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బొమ్మనహాళ్: మండలంలోని ఉప్పరహాళ్ గ్రామంలో మంగళవారం ఉదయం 6 గంటలకు, సింగానహళ్లిలో మధ్యాహ్నం 3 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె. ఈశ్వరరెడ్డి సోమవారం తెలిపారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు హాజరుకావాలన్నారు.

వజ్రకరూరు: మండలంలోని గంజికుంటలో రెండో రోజు మంగళవారం ఉదయం 9 గంటలకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్న గౌడ్, గ్రామ సచివాలయ కన్వీనర్ రామాంజనేయులు సోమ వారం తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలన్నారు.

నిజాయితీ చాటుకున్న డ్రైవర్

కళ్యాణదుర్గం: స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న పవన్‌కుమార్ నిజాయితీ చాటుకున్నాడు. 20 రోజుల క్రితం మారుతమ్మ అనే మహిళ కళ్యాణదుర్గం నుంచి స్వగ్రామం ఎరడికెరకు వెళ్తోంది. ఈ క్రమంలో బస్సులో పర్సును పోగొట్టుకుంది. ప్రయాణికులు దిగిన అనంతరం పర్సు కనబడడంతో డ్రైవర్ తన దగ్గర పెట్టుకున్నాడు. అప్పటి నుంచి మహిళ ఆచూకీ కోసం ప్రయత్నించాడు. సోమవారం కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపోలో పాబ్బర్లపల్లి సర్వీసు బస్సులో ఆమె ఎక్కింది. గుర్తించిన డ్రైవర్ పవన్ పర్సును మహిళకు అందించాడు. పర్సులో ఉన్న నగదు రూ.2500 తిరిగి ఇవ్వడంతో మహిళ డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



రైతులకు సబ్సిడీ వ్యవసాయ పరికరాలు అందిస్తున్న జోనల్ చైర్మన్ ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెలిగొండ, బూదగవి, ఉరవకొండ గ్రామాల్లో రైతు ఉత్పాదక పెంపుదలకు వ్యవసాయ పరికరాలను వాటర్ షెడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ లలితమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి రూ.1.40 కోట్ల విలువ చేసే వ్యవసాయ పరికరాలు అందించామన్నారు. 80శాతం సబ్సిడీతో అందిస్తున్న ఆయిల్ ఇంజన్లు, టార్పాలిన్లులు, స్ప్రేయర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వెలిగొండ గ్రామంలో వైస్ ఎంపీపీ నరసింహులు ఆధ్వర్యంలో వ్యవసాయ పరికరాల పంపిణీ చేపట్టారు. మొత్తం 82 మంది రైతులకు రూ.17.20 లక్షల విలువ చేసే వ్యవసాయ పరికరాలు అందించారు. కార్యక్రమంలో వాటర్‌షెడ్ కమిటీ చైర్మన్ గాదిలింగ, కమిటీ సభ్యులు, వాటర్ షెడ్ టెక్నికల్ ఆఫీసర్ విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

కదమలకుంటలో తెలుగుదేశంపార్టీకి షాక్

వజ్రకరూరు: మండలంలోని కడమలకుంలో తెలుగుదేశం పార్టీకి గట్టి షాక్ తగిలింది. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎం.ప్రకాష్, ఎం.సురేంద్రతో పాటు మరో 15 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం ఉరవకొండ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జోనల్ ఇన్‌చార్జ్ వై. ప్రణయ్ కుమార్‌రెడ్డి సమక్షంలో టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, నాయకులు సుంకప్ప, డీలర్ సుంకన్న, ముసిలిరెడ్డి, ఎర్రిస్వామి, సురేష్, వెంకటేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కౌన్సిల్ వేదిక కావాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గంటౌన్: పట్టణాభివృద్ధికి కౌన్సిల్ వేదిక కావాలని, సభ్యుల నిర్ణయాలను సకాలంలో అమలు చేసి ప్రజలకు మరింత మెరుగైన పాలన అందజేయాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. సోమవారం పురపాలక సంఘంలోని కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్ హాజరయ్యారు. ముందుగా మున్సిపల్ సిబ్బంది కౌన్సిల్ అజెండాలోని అభివృద్ధి అంశాలను చదివి వినిపించగా ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం విప్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు పట్టణంలో చేపట్టే అభివృద్ధి అంశాలను కౌన్సిల్‌లో నిర్ణయించిన మేరకు మరుసటి సమావేశంలో కచ్చితంగా అమలు చేస్తే వందశాతం అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరుతాయన్నారు. త్వరలో పట్టణంలోని లక్ష్మీబజార్‌లో ప్రధాన కల్వర్టును పూర్తి చేసి మంపు సమస్యకు పరిష్కారం చూపడంతోపాటు వెంకటేశ్వర కాలనీ, మొలకాల్మూరు రోడ్డు నందు గల డ్రైనేజీ సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న సురక్ష'ను విజయవంతం చేయాలన్నారు. అనంతరం జరిగిన జీరో అవర్‌లో పలువురు కౌన్సిలర్లు తమ వార్డు పరిధిలో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఖాళీ బిందెలతో కౌన్సిల్‌కు వచ్చి నిరసన తెలిపిన టీడీపీ కౌన్సిలర్లపై కౌన్సిలర్లు గోవిందరాజులు, పైతోట సంజీవప్ప తప్పుబట్టారు. ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కమిషనర్ దివాకర్‌రెడ్డి, టీపీఓ మారుతిప్రసాద్, ఏఈ గోపినాథ్, హౌసింగ్ ఏఈ జయచంద్ర, విద్యుత్‌శా ఏఈ బాలు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో అర్హులందరికీ లబ్ధి

కంబదూరు/బ్రహ్మసముద్రం/గుమ్మఘట్ట/ఉరవకొండ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సుధాకర్‌రాజు, వైఎస్సార్‌సీపీ బీసీ,రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప,సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, సర్పంచ్‌లు రాజగోపాల్,చంద్రశేఖర్, అమర్ సూచించారు. సోమవారం కంబదూరు మండల కేంద్రంలోని ఆర్డీటీ కాలనీలో వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మల్లేష్, భాస్కర్, ఈరన్న, మారెన్న, నాయకులు అలీ, విల్సన్, రామస్వామి, మల్లి, హనుమంతరాయుడు, చెన్నకేశులు, సచివాలయ సిబ్బంది అనురాధ, శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మసముద్రం మండలంలోని వేపులపర్తి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ బాలకిషన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. గుమ్మఘట్ట మండలకేంద్రంలో జగనన్న సురక్ష పథకంలో భాగంగా సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ రఘు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉరవకొండ మండలంలోని 19 గ్రామ సచివాలయాల పరిధిలోని జూలై 1 నుంచి జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ చంద్రమౌళి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కంబదూరు: మండలంలోని కంబదూరు, తిమ్మాపురం 33–11 కేవీ సబ్ స్టేషన్లలో మరమ్మతుల వల్ల మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీ శ్రీనివాస్ నాయుడు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో కరెంట్ సరఫరా నిలిపి వేస్తామన్నారు.

దాడులు నివారించాలి

కూడేరు: దళితులు,దివ్యాంగులు, మహిళలపై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నేత రాజు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ఒక్క రోజు నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పొలాలకు దారి చూపాలి

కుందుర్పి: స్థానిక కుందుర్పమ్మ కొండ వెనుక ఉన్న సాగు భూముల్లోకి వెళ్లేందుకు దారి చూపాలని కుందుర్పికి చెందిన 200 మంది రైతులు సోమవారం తహసీల్దార్ విజయకుమారి, ఎంపీడీఓ వెంకటనాయుడుకు వినతి పత్రాలు అందజేశారు. సుమారు 600 ఎకరాల సాగుభూములు కుందుర్పమ్మ కొండ పరిసర ప్రాంతాల్లో ఉన్నాయని, దారి లేక పంట దిగుబడిని ఇళ్లకు చేర్చుకోవాలంటే ఇబ్బంది పడుతున్నామని రైతులు వాపోయారు.

సబ్ రిజిస్ట్రార్ నిర్వాకం

కళ్యాణదుర్గం: కొనుగోలుదారులకు తెలియకుండా కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసిన ఘటన కళ్యాణదుర్గంలో చోటు చేసుకుంది. బాధితుడు తనకు జరిగిన అన్యాయంపై సోమవారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బెళుగుప్ప మండలం నరసాపురం గ్రామానికి చెందిన తలారి ఆంజనేయులు 2022 జనవరి 18న అదే గ్రామానికి చెందిన భోగతి చంద్రమ్మ నుంచి సర్వే నెంబర్ 61–1లో 4.03 ఎకరాలు కొనుగోలు చేశాడు. అయితే తన ప్రమేయం లేకుండా కళ్యాణదుర్గం సబ్‌రిజిస్ట్రార్ ఆ భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేశారని వాపోయాడు. ప్రస్తుతం ఎకరం మార్కెట్ విలువ రూ.30లక్షలు పలుకుతుండడంతో బయటి వ్యక్తులతో కలసి అక్రమాలకు తెరలేపారన్నారు. సబ్ రిజిస్ట్రార్‌ను అడిగితే పొంతన లేని సమాధానం చెబుతున్నారని వాపోయాడు. కాగా ఈ విషయంపై సబ్ రిజిస్ట్రార్‌ను సాక్షి వివరణ కోరగా బాధితుడితో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు.

బాలికపై అత్యాచారయత్నం

కంబదూరు: మండలంలోని కర్తనపర్తి గ్రామానికి చెందిన పదేళ్ల బాలికపై ఓ వృద్ధుడు అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన శిల్ప, నరేష్ దంపతుల కుమార్తె బహిర్భూమికి వెళ్లగా అదే గ్రామానికి చెందిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన తిమ్మప్ప (50) అనే వృద్ధుడు బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక కేకలు వేయడంతో అతడు పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



కళ్యాణదుర్గం రూరల్: మాట్లాడుతున్న జడ్జి సుభాన్

కళ్యాణదుర్గం రూరల్/కళ్యాణదుర్గం/కంబదూరు/బ్రహ్మసముద్రం/కుందుర్పి/రాయదుర్గంటౌన్/కణేకల్లు/గుమ్మఘట్ట/బొమ్మనహాళ్: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి సుభాన్ సూచించారు. కళ్యాణదుర్గం కోర్టు ఆవరణలో సోమవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో చెడు మార్గాలవైపు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు దేవేంద్ర, తిప్పేస్వామి, పట్టాభి, హనుమంతరెడ్డి, రామ్మూర్తి, రామాంజనేయులు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కళ్యాణదుర్గంలో డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జూనియర్ కాలేజీ నుంచి పోలీసులు, ఎక్సైజ్ అధికారులు, విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. పట్టణ సీఐ తేజ మూర్తి, పోలీసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కంబదూరులో నిర్వహించిన ర్యాలీలో తహసీల్దార్ నయాజ్ అహ్మద్, సెబ్ సీఐ మొహిద్దీన్ బాషా, ఎస్‌ఐ రాజేష్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిక్క బొమ్మప్ప, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మసముద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఎస్‌ఐ పరుశురాముడు, సిబ్బంది, ప్రిన్సిపాల్ సత్యవతమ్మ తదితరులు పాల్గొన్నారు. కుందుర్పిలో నిర్వహించిన ర్యాలీలో ఎస్‌ఐ కృష్ణమూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే రాయదుర్గం పట్టణంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. రాయదుర్గం అర్బన్ సీఐ లక్ష్మణ, సెబ్ ఎస్‌ఐ హరికృష్ణ వైద్య ఆరోగ్య సిబ్బంది, మాస్ ఎడ్యుకేషన్, విద్యార్థులు పాల్గొన్నారు.కణేకల్లులో నిర్వహించిన ర్యాలీలో రాయదుర్గం రూరల్ సీఐ యుగంధర్, సెబ్ సీఐ గోపిక్రిష్ణ, ఎస్‌ఐ దుగ్గిరెడ్డి, సెబ్ ఎస్‌ఐ మారుతీప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. గుమ్మఘట్టలో ఎస్‌ఐ సునీత , ఎంజీబీ ప్రిన్సిపాల్ శ్రీదేవి, విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. అలాగే బొమ్మనహాళ్‌లో నిర్వహించిన ర్యాలీలో ఎస్‌ఐ శివ, సిబ్బంది, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులు గడువులోపు పూర్తి చేయాలి

ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు కింద చేపట్టిన పనులను సెప్టంబర్ 15లోగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్ఈ భాగ్యరాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నాడు–నేడు పనుల పురోగతిపై ఆయన నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఎస్ఈ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు నాడు–నేడు కింద చేపట్టిన గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, ఆర్‌బీకెలను సెప్టెంబర్ 15 లోగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం బిల్లులు పెండింగ్ లేకుండా చెల్లిస్తుందన్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో గుర్తించిన పనులను కూడా కాంట్రాక్టర్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలన్నారు. పీఆర్ ఈఈ రవి, డీఈ అరుణ్‌కుమార్, ఐదు మండలాల ఎంపీడీఓలు, పీఆర్ జేఈలు, సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

విడపనకల్లు: మండల కేంద్రంలోనిని కెనరా బ్యాంకు మేనేజర్ వీరకిషోర్‌పై చర్యలు తీసుకోవాలని మహిళలు, రైతులు డిమాండ్ చేశారు. రౌడీలా ప్రవర్తిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మహిళా రైతులను కూడా దుర్భాషలాడుతున్న ఆయనపై చర్యలు తీసుకోవాలని బ్యాంకు ఎదుట ఆందోళన చేశారు. పంట రుణాలు మంజూరు చేయడానికి రెండు నెలలుగా బ్యాంకు చుట్టూ తిప్పుకుట్టున్నారని, అంతే కాకుండా పంట రుణాలకు సంబంధించి అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని రైతులు మేనేజర్ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు భరోసా రైతులకు తెలియకుండా ఖాతాలో నుంచి డ్రా చేసి వడ్డీకి జమ చేశామని బుకాయిస్తున్నారని వాపోయారు. అనంతరం కెనరా బ్యాంకు మేనేజర్ వీర కిషోర్‌పై చర్యలు తీసుకోవాలని రైతులు రోడ్డెక్కి డిమాండు చేశారు. ఉరవకొండ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ రైతుల వద్దకు చేరుకుని సమస్యలను విన్నారు. అనంతరం మేనేజర్ తీరుపై ఆర్‌ఎంతో సీఐ ఫోన్‌లో మాట్లాడి.. సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు.

'అమృత్ సరోవర్'తో భూగర్భ జలాల వృద్ధి

రాయదుర్గం: చెరువులను బలోపేతం చేసి సాగునీటిని పెంపొందించేందుకు అమృత్ సరోవర్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని రాయదుర్గం క్లస్టర్ ఉపాధి హామీ పథకం ఏపీడీ జయకుమార్‌బాబు అన్నారు. సోమవారం గుమ్మఘట్ట, రాయదుర్గం, డి హీరేహాళ్ మండలాల్లో 'అమృత్ సరోవర్' ద్వారా జరిగే పనులను ఆయన పరిశీలించారు. ఏపీడీ మాట్లాడుతూ జిల్లాకే ఆదర్శంగా భూపసముద్రం చెరువు రూపుదిద్దుకుంటోందన్నారు. ఈ చెరువు పరిశీలనకు త్వరలో పీడీ వేణుగోపాల్‌రెడ్డి వస్తారన్నారు. సీనియర్ టీఏ మల్లికార్జున కృషితో పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో మిగతా చోటకంటే ఈ చెరువులో 70 శాతంపైగా పనులు పూర్తికావచ్చాయన్నారు. చెరువులో మట్టి తొలగించి గట్టుకు వేయడంతో బలోపేతమైందన్నారు. తద్వారా నీరు ఎక్కువగా ఇంకే ఆస్కారం పెరిగి భూగర్భ జలాలు వృద్ధి చెందే ఆస్కారం ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ సురేష్, ఏపీడీ అసిస్టెంట్ దేవరాజు, ఈసీ అంజన్‌కుమార్, టీఏ మల్లికార్జున, క్షేత్ర సహాయకుడు వన్నూర్‌స్వామి, ఉపాధి మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జగన్ పాలనలోనే అభివృద్ధి



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మొదటివార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కింద మంజూరైన నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి అయన భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీరాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచు మోనాలిసా, బ బీసీ సెల్ కార్యదర్శి వశికెర రమేష్, ఎంపీటీసీ ఫిరోజ్‌భాను, తహసిల్దార్ అనిల్‌కుమా ర్, ఎంపీడీఓ విజయలలిత.పీఆర్ ఏఈ మణిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



ఎంఈఓ- 2 రామచంద్ర

గుమ్మఘట్ట: ఎంఈఓ–2గా రామచంద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సీకేపల్లి మండలం న్యామద్దెల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న రామచంద్ర పదోన్నతిపై ఎంఈఓ–2గా ఇక్కడికి బదిలీ అయ్యారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, రైతు ఉత్పత్తిదారుల సంఘం ఉపాధ్యక్షుడు కేఎం రాజు, నాయకులు బీటీపీ హనుమంతు, వన్నూరుస్వామి, తిమ్మప్ప, పలువురు ఉపాధ్యాయులు ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

విలేకరుల భారీ నుంచి కాపాడండి



ఎస్ఐకి వినతిపత్రం అందజేస్తున్న వైస్ ఎంపీపీ రమేష్

బొమ్మనహాళ్: ఆంధ్రజ్యోతి విలేఖరి మహేష్, టీవీ5 విలేఖరి గురు రాఘవేంద్ర భారీ నుంచి తనను కాపాడాలని వైస్ ఎంపీపీ రమేష్ మంగళవారం ఎస్ఐ శివకు ఫిర్యాదు చేశారు. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి విలేఖరి, టీవీ5 విలేఖరి నెలనెలా డబ్బులు ఇవ్వమని పీడిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులతో మాట్లాడి నెలకు రూ. 5 వేలు ఇవ్వాలని, లేకపోతే వ్యతిరేకమైన వార్తలు రాస్తామంటూ బెదిరిస్తున్నారన్నారు. ఇప్పటికే నాలుగు సార్లు రూ.5 వేలు వంతున ఇద్దరికీ ఇచ్చానన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ శివ తెలిపారు.

రస్తా ఆక్రమించిన విలేకరిపై చర్యలు తీసుకోండి

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన ఈనాడు దినపత్రిక విలేఖరి వెంకటేశులు రస్తాను ఆక్రమించి, రెండు దుకాణాలను ఏర్పాటు చేశారని ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన నాగలక్ష్మి , దుదేకుల హుసేనమ్మ సోమవారం తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ శివకు వినతి పత్రం అందజేశారు. గతంలో మా ఇళ్ల వద్ద నుంచి మెయిన్ రోడ్డులోకి రస్తా ఉండేందని, విలేఖరి గత టీడీపీ ప్రభుత్వంలో రస్తాను ఆక్రమించి డ్రైనేజీ కాలువకు ఆనుకుని రెండు దుకాలనాలను నిర్మించారన్నారు. విలేకరిపై చర్యలు తీసుకుని, షాపులను తొలగించి గతంలో ఉండే రస్తాను ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ కోటేశ్వరరెడ్డి, వన్నూరుస్వామి పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలు పెండింగ్ ఉండకూడదు



సమస్యలు తెలుసుకుంటున్న అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి

కళ్యాణదుర్గం: ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలోలో వచ్చే అర్జీలను పెండింగ్‌లో ఉంచకూడదని అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఆర్డీఓ నిషాంత్ రెడ్డి సూచించారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై అర్జీదారులు అధికారులకు విన్నవించారు. ముఖ్యంగా రస్తా, భూ సమస్యలపై పలువురు వినతిపత్రాలు అందజేశారు. వారు మాటాల్డుతూ స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వికసించిన బ్రహ్మకమలం



బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని బోయ ఈశ్వర్, గంగమ్మ దంపతుల ఇంటి ఆవరణలో ఆదివారం అర్ధరాత్రి బ్రహ్మ కమలం వికసించింది. చుట్టుపక్కల ప్రజలు తరలివచ్చి బ్రహ్మకమలానికి పూజలు నిర్వహించారు.

జోడు లింగాలకు విశేష పూజలు

కూడేరు: మండల కేంద్రంలోని శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ముందుగా అర్చకుడు మహేష్, పురోహితుడు శివశంకర శాస్త్రి జోడు లింగాలకు క్షీరాభిషేకం, రుద్రాభిషేకం చేపట్టారు. అనంతరం వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరణ చేసి ఆకుపూజ కట్టారు. పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని జోడు లింగాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పోనుగంటి ఆర్యవైశ్య సంఘం తరపున భక్తులకు అన్నదానం చేశారు

కుందుర్పిలో ఆరోగ్య సర్వే

కుందుర్పి: మండల కేంద్రంలో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సంస్థ ఉమ్మడి జిల్లాల కో–ఆర్డినేటర్ గోవిందయ్య స్థానిక వైద్యాధికారిణి చాంద్ బేగం ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుటంబ నియంత్రణ, మాతా శిశు సంరక్షణ, పోషణ, రక్తహీనత, వ్యాధినిరోధక టీకాలు, పారిశుధ్యం తదితర అంశాలపై వివరాలు సేకరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మోహన్, అసిస్టెంట్ శ్రీనాథ్, ఏఎన్‌ఎం సుధాలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

'పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి'

కూడేరు: మండలంలోని కమ్మూరు పొలం సర్వే నంబర్ 546లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, కోశాధికారి రాయుడు కోరారు. ఈ మేరకు వారు సోమవారం పేదలతో కలసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ మండలంలో అనేక మంది పేదలు ఇంటి స్థలాలు లేక బాడుగ ఇళ్లలో నివాసముంటున్నారన్నారు. అధికారులు స్పందించి 546లో ఇంటి స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించండి

బొమ్మనహాళ్: కుష్టు వ్యాధి నిర్మూలనలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతా భార్గవి సూచించారు. సోమవారం మండలంలోని శ్రీధరఘట్ట, ఉద్దేహాళ్ గ్రామాల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన, జైనాభి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.